ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 09.04.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. అస్సోం, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది.

2. భారత ప్రజాస్వామ్యాన్ని మరింత చైతన్యవంతంగా, భాగస్వామ్యయుతంగా మార్చడానికి చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం ఎంతైనా అవసరమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

3. జైన మతంతో పాటు మానవాళికి శాంతి, ఆధ్యాత్మికత కోసం నవకార్ మహామంత్రం ఒక శక్తివంతమైన మాధ్యమమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు.

**4.** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారతదేశ వృద్ధి రేటు అంచనాను ప్రపంచ బ్యాంక్ 6.3 శాతం నుండి 6.6 శాతానికి పెంచింది.

**ASSAM, KRALA, PUDUCHHERY-VOTER-TURNOUT-11AM**

అస్సోం, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఉదయం 11 గంటల వరకు అస్సోంలో 38.92 శాతం, కేరళంలో 33.28 శాతం, పుదుచ్చేరిలో 37.06 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది. అస్సోంలోని 126 స్థానాలకు, కేరళలోని 140 స్థానాలకు, పుదుచ్చేరిలోని 30 స్థానాలకు ఈరోజు ఒకే దశలో పోలింగ్ నిర్వహిస్తున్నారు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఈనెల 23న పోలింగ్

జరుగుతుంది. అన్ని రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వచ్చే నెల మే 4 తేదిన విడుదలవుతాయి.

**NSD**

**WB - PM MEETING**

బిజెపి సీనియర్ నాయకుడు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు పశ్చిమ బెంగాల్ లోని హాల్దియాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. ప్రధానమంత్రి హాల్దియా టౌన్‌షిప్‌లో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఆ తర్వాత అసన్సోల్, బీర్భూమ్ లోని సూరిలో జరిగే ర్యాలీలలో పాల్గొంటారు. మరోవైపు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రైతుల సమావేశంలో పాల్గొననుండగా, టీఎంసీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఉత్తర 24 పరగణాల జిల్లాలో పలు ర్యాలీల్లో పాల్గొంటారు. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి అబూ హసీమ్ ఖాన్ చౌదరి మరణించారని వార్తలు అందుతున్నాయి.

**NSD**

**TN - LAST DATE WITHDRAWAL**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణకు ఈరోజు చివరి రోజు. మొత్తం 7 వేల 599 నామినేషన్లలో 5 వేల 24 ఆమోదించబడగా, 2 వేల 470 తిరస్కరణకు గురయ్యాయి. ఈనెల 23న జరగనున్న ఒకే దశ ఎన్నికల ద్వారా మొత్తం 234 నియోజకవర్గాలకు ప్రతినిధులను ఎన్నుకునేందుకు 5 కోట్ల 73 లక్షల మంది ఓటర్లు సిద్ధంగా ఉన్నారు.

**NSD**

**REV PM-OPED**

భారత ప్రజాస్వామ్యాన్ని మరింత చైతన్యవంతంగా, భాగస్వామ్యయుతంగా మార్చడానికి చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం అవసరమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఒక పత్రికా వ్యాసంలో నరేంద్రమోదీ అభిప్రాయాలను పంచుకుంటూ... ఈ రిజర్వేషన్లను అమలు చేయడంలో ఏవైనా జాప్యం జరిగితే అది చాలా దురదృష్టకరమని అన్నారు. మహిళా రిజర్వేషన్లను ముందుకు తీసుకెళ్లే కీలక బిల్లుపై చర్చించి, ఆమోదించేందుకు ఈనెల 16న పార్లమెంటును సమావేశపరుస్తున్నట్లు ప్రధానమంత్రి తెలిపారు.

**BYTE - NARENDRA MODI**

2029 లోక్‌సభ ఎన్నికలు, రాబోయే వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు మహిళా రిజర్వేషన్లతోనే నిర్వహించడం అత్యంత ఆవశ్యకమని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. గత దశాబ్దాలుగా ప్రజాస్వామ్య సంస్థల్లో మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించేందుకు గత ప్రభుత్వాలు ప్రయత్నించాయని గుర్తు చేశారు. ఇందుకోసం కమిటీలు వేశారని, బిల్లు ముసాయిదాలను ప్రవేశపెట్టారని, కానీ అవి ఎప్పుడూ చట్టరూపం దాల్చలేదన్నారు. సెప్టెంబర్ 2023లో పార్లమెంటు అదే ఏకాభిప్రాయంతో 'నారీ శక్తి వందన్ అధినియం'ను ఆమోదించిందని నరేంద్రమోదీ పేర్కొన్నారు.

**BYTE - NARENDRA MODI**

చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం అనేది కోట్లాది మంది భారతీయ మహిళల ఆకాంక్షలకు ప్రతిబింబమని, మహిళలు అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందనే సూత్రానికి ఇది నిదర్శనమని మోదీ తెలిపారు. శాస్త్ర, సాంకేతికత నుండి వ్యవస్థాపకత వరకు, క్రీడల నుండి సాయుధ దళాల వరకు, సంగీతం నుండి కళల వరకు ప్రతి రంగంలోనూ మహిళలు దేశ పురోగతిలో ముందంజలో ఉన్నారని మోదీ కొనియాడారు.

**NSD**

**AMIT SHAH - NAVKAR MANTRA**

జైన మతంతో పాటు మానవాళికి శాంతి, ఆధ్యాత్మికత కోసం నవకార్ మహామంత్రం ఒక శక్తివంతమైన మాధ్యమమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ప్రపంచ నవకార్ మహామంత్ర దినోత్సవం సందర్భంగా ఈరోజు న్యూఢిల్లీలో సాధువులు, భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ అమిత్ షా... భారతదేశం అనేక వర్గాలకు, మతాలకు నిలయమని, మంత్రం జీవితానికి శక్తిని ఇస్తుందని, చైతన్యాన్ని మేల్కొల్పుతుందని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ఒకరిపై ఒకరు తమ ఇష్టానుసారం యుద్ధాలకు దిగుతున్న ప్రస్తుత తరుణంలో, ప్రపంచ సంక్షేమం కోసం శాంతియుత నవకార్ మంత్రాన్ని పఠించినందుకు జైన్ అంతర్జాతీయ వాణిజ్య సంస్థను అమిత్ షా అభినందించారు.

**BYTE - AMIT SHAH**

**NSD**

**WORLD-BANK-INDIA**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారతదేశ వృద్ధి రేటు అంచనాను ప్రపంచ బ్యాంక్ 6.3 శాతం నుండి 6.6 శాతానికి పెంచింది. దేశీయంగా ఉన్న బలమైన డిమాండ్, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల కారణంగా ఈ వృద్ధి సాధ్యమని బ్యాంక్ పేర్కొంది. దక్షిణాసియాలో భారత్ ప్రధాన వృద్ధి ఇంజిన్‌గా కొనసాగుతుందని ప్రపంచ బ్యాంక్ అంచనా వేస్తోంది. బలమైన దేశీయ డిమాండ్, ఎగుమతుల రంగంలో ఉన్న స్థిరత్వం కారణంగా భారతదేశ వృద్ధి రేటు 2025 ఆర్థిక సంవత్సరంలో 7.1 శాతం ఉండగా, 2026 ఆర్థిక సంవత్సరానికి అది 7.6 శాతానికి వేగవంతం అవుతుందని అంచనా వేసింది.

**NSD**

**ASIAN INDIA - OFFICIALS MEET**

28వ ఆసియా-భారత్ ఉన్నతాధికారుల సమావేశం ఈరోజు ఫిలిప్పీన్స్ లోని మనీలాలో జరిగింది. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తూర్పు కార్యదర్శి పి. కుమరన్, ఫిలిప్పీన్స్ విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి లియో ఎం. హెర్రెరా-లిమ్ ఈ సమావేశానికి సహ-అధ్యక్షత వహించారు. గతేడాది అక్టోబర్‌లో జరిగిన ఆసియా-భారత్ సదస్సు నిర్ణయాల అమలులో సాధించిన పురోగతిని ఈ సమావేశంలో సమీక్షించినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**LPG VESSEL ASHA**

భారతీయ జెండాతో ఉన్న గ్రీన్ ఆశా అనే ఎల్పీజీ నౌక ఈరోజు ముంబై లోని జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ కు చేరుకుంది. ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ మధ్య ఘర్షణలు ప్రారంభమైన తర్వాత హార్ముజ్ జలసంధి దాటి జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ కు చేరుకున్న మొదటి నౌక ఇది. ఈ నౌకలో 15 వేల 400 టన్నుల ఎల్పీజీ ఉందని, సిబ్బంది, సరుకు సురక్షితంగా ఉన్నాయని అధికారులు తెలిపారు.

**NSD**

**HYDRO ELECTRIC PROJECT**

అరుణాచల్ ప్రదేశ్, అంజా జిల్లాలో 1200 మెగావాట్ల కలాయ్-II జలవిద్యుత్ ప్రాజెక్టు

నిర్మాణానికి కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. దీని అంచనా వ్యయం 14 వేల కోట్ల రూపాయలకు పైగా ఉంది. దీంతో పాటు, కమ్లే, క్రా దాదీ, కురుంగ్ కుమే జిల్లాల్లో 26 వేల కోట్లకు పైగా వ్యయంతో 1,720 మెగా వాట్ల కమల జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి కూడా మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

**NSD**

**VIKRAM MISRI-US VISIT**

భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి పెంటగాన్‌లో అమెరికా రక్షణ విధానాల సెక్రటరీ ఎల్‌బ్రిడ్జ్ కోల్బీతో సమావేశమయ్యారు. ఇండో-పసిఫిక్ ప్రాంతం, పశ్చిమాసియాలో జరుగుతున్న పరిణామాలపై ఇరువురు చర్చించారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం వాషింగ్టన్ డీసీ చేరుకున్న మిస్రి, ఫిబ్రవరిలో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ పర్యటన తర్వాత ఉన్నత స్థాయి సంబంధాలను కొనసాగించే దిశగా ఈ సమావేశాల్లో పాల్గొంటున్నారు.

**NSD**

**IPL**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగే మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్ తలపడతాయి. ఈ మ్యాచ్ సాయంత్రం 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. కాగా, నిన్న రాత్రి ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ కేవలం ఒక్క పరుగు తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్ పై విజయం సాధించింది. 210 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. అంతకుముందు, టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 210 పరుగులు చేసింది.

**NSD**

**NEELAM DP-I 09.04.2026**

**REV PM-OPED**

Prime Minister Narendra Modi has said that reservation for women in legislative bodies is the need of the hour to make Indian democracy more vibrant and participative. Expressing his thoughts in an Op-Ed, Mr Modi said that any delay in bringing this reservation will be deeply unfortunate. He said

that Parliament has been convened on 16th of this month to discuss and pass an important bill that advances women's reservation.

**(Byte - Narendra Modi)**

Prime Minister Modi said that it is imperative that the 2029 Lok Sabha elections and the Assembly elections to the various states in the coming times are conducted with women's reservation in place. He said, over the decades, there have been repeated efforts to provide women with their rightful place in democratic institutions by the previous governments. Mr Modi said, Committees were made, bill drafts were introduced but they never saw the light of day. He said, in September 2023, Parliament passed the Nari Shakti Vandan Adhiniyam with the same spirit of consensus.

**(Byte - Narendra Modi)**

Prime Minister said that the women constitute nearly half of India's population and their contributions to the nation are vast and invaluable. In his Op-Ed, Mr Modi said that the reservation for women in legislative bodies is a reflection of the aspirations of crores of women across India and affirmation of the principle, that society progresses when women progress. Highlighting the contribution of women, the Prime Minister said women are at the forefront of the country's progress across every field, from science and technology to entrepreneurship, from sports to the armed forces and from music to the arts. He added, when women participate in administration and decision-making, they bring with them experiences and insights that enrich public discourse and improve the quality of governance.

**<><>DIPENDRA/RISHU/1047**

**NEELAM DP-I 09.04.2026**

**VIKRAM MISRI-US VISIT**

Foreign Secretary Vikram Misri discussed the ongoing developments in the Indo-Pacific region and West Asia with US Under Secretary of War for Policy, Elbridge Colby at the Pentagon. Mr Misri met the Under Secretary today after their recent meeting in New Delhi, on the sidelines of the India-US Defence Policy Group meeting. Foreign Secretary Vikram Misri is on a three-day visit to Washington D.C. in the United States. The visit follows the External Affairs Minister Dr S Jaishankar' s visit to Washington D.C. in February this year and is in keeping with the regular high-level exchanges between the two sides.

**<><>RISHU/1045**

**SHUKLA :: GOPAL DP-I 09.04.2026**

**LPG VESSEL ASHA**

An India-flagged LPG vessel, Green Asha, arrived in Mumbai today and berthed at the liquid terminal of Jawaharlal Nehru Port Authority, JNPA. The vessel crossed the Strait of Hormuz carrying 15,400 tonnes of LPG. It is the first such vessel to reach JNPA since the onset of the conflict involving Iran, the United States and Israel. All crew members on board are reported safe, and the cargo is secure.

**<><><>ANKITA APTE/MUMBAI/MAIL/1042 HRS**

**NEELAM : PAWAN DP-I 09.04.2026**

**TN - LAST DATE WITHDRAWAL**

In Tamilnadu today is the last date for withdrawal of nomination. Of the 7 thousand 5 hundred 99 nominations received, 5 thousand 24 nominations were valid and accepted, 2 thousand 4 hundred 70 nominations were rejected and till now 105 nominations have been withdrawn for the single phase of polls to be held on the 23rd of this month. A total of five Crore 73 lakh voters will be electing 234 representatives for their constituencies in Tamilnadu.

<><><>**JOY/CHENNAI/MAIL/1040 HRS**

**NEELAM : PAWAN DP-I 09.04.2026**

**WB - PM MEETING**

Senior BJP leader and Prime Minister Narendra Modi will address public meetings in Haldia, Asansol and Suri in Birbhum district. BJP leader and Union Minister Shivraj Singh Chouhan will join a meeting with farmers at Singur of Hooghly district followed by a conclave in Kolkata. BJP president Nitin Nabin will address public meeting at Chakulia in North Dinajpur. TMC supremo Mamata Banerjee will address public rallies in several places in North 24 Parganas district. Veteran Congress leader former Minister Abu Hasem Khan Chowdhury passed away.

<><><>**RNU KOLKATA/MAIL/1032 HRS**

**NEELAM : PAWAN DP-I 09.04.2026**

**HYDRO ELECTRIC PROJECT**

Union Cabinet has today approved Investment Proposal for construction of 1200 MW Kalai-II Hydro Electric Project in Anjaw District of

Arunachal Pradesh with an outlay of 14105.83 crore rupees and completion period of 78 months. Additionally, Cabinet has also approved Investment Proposal for construction of 1720 MW Kamala Hydro Electric Project in Kamle, Kra Daadi & Kurung Kumey Districts with an outlay of 26,069.50 crore rupees and completion period of 96 months.

<><><>**MANOJ KUMAR SHARMA/ITANAGAR/MAIL/1033 HRS**

**NEELAM DP-I 09.04.2026**

**AMIT SHAH - NAVKAR MANTRA**

Union Home Minister Amit Shah has said that Navkar Mahamantra is a powerful medium to adopt peace and spirituality for Jainism as well as the entire human society. Addressing the saints and devotees in New Delhi today on World Navkar Mahamantra Day, Mr Shah said that India is home of many communities and religions. He said that mantra gives life vigour and it awakens the consciousness. Mr Shah congratulated Jain International Trade Organization for chanting the peaceful Navkar Mantra from Delhi for the welfare of the entire world, especially at a time when the whole world is bent upon war to impose its will upon one another.

**(Byte - Amit Shah)**

**<><>DIPENDRA/1141**

**WORLD BANK INDIA**

The World Bank has raised India’s growth forecast from 6.3 percent to 6.6 percent for the current financial year, owing to strong domestic demand and free trade agreements. World Bank expects India to remain the primary engine of growth in South Asia. In India, growth is estimated to have accelerated from 7.1 percent in Financial year 2025 to 7.6 percent in Financial Year 26, owing to strong domestic demand and export resilience.

**NEELAM DP-I 09.04.2026**

**ASIAN INDIA - OFFICIALS MEET**

The 28th ASEAN-India Senior Officials’ meeting was co-chaired by Secretary (East) at the Ministry of External Affairs, P Kumaran and Undersecretary for Policy at Department of Foreign Affairs of Philippines Leo M Herrera-Lim, in Manila, Philippines today. In a social media post, the Ministry of External Affairs said that in the meeting, progress in the implementation of decisions of the ASEAN-India Summit held in October last year was reviewed. He added that they discussed ways to strengthen the

Comprehensive Strategic Partnership as the year 2026 mark as ASEAN-India Year of Maritime Cooperation.

**<><>SAKLEN/1155**